## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల** రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675



సంపుటి 7 | సంచిక 278 | కర్నూలు | బుధవారం, 21 ఫిబ్రవరి 2024 | పేజీలు 9 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyd


# పరువు నష్టం కేసులో..
# రాహుల్‌కు ఊరట


**అమిత్‌షా వ్యాఖ్యల కేసులో బెయిల్**

**సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత**



కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా యూపీలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్.. కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నాడు బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడారు. - శ్రీచక్ర, లక్నో

2



# మేడారంలో.. సందడే సందడి

- భారీగా తరలివస్తున్న భక్తులు
- నేటినుంచి నాలుగురోజుల జాతర
- పూనుగొండ్ల పగిడిద్దరాజు గుడిలో ప్రత్యేక పూజలు
- గద్దెల వద్దకు బయలుదేరిన పగిడిద్దరాజు
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

7

# మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్

- **సర్వసన్నద్ధంగా కేంద్ర ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

సార్వత్రిక ఎన్నికలతేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు సిద్దంగా ఉన్నామని ఇప్పటికే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రకటించారు. ఈ క్రమంలో త్వరలోనే నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రచారం సాగుతోంది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కంపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకోసం మార్చి 8-9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఈ బృందం సమావేశం కానున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్‌లో




పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించనుంది. లోక్‌సభతో పాటే స్థానిక అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మార్చి రెండోవారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# అందుబాటులోకి 'మై మేడారం' యాప్

**ములుగు,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

మేడారం జాతరకు వెళుతున్న భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాల వివరాలను తెలిపేందుకు ప్రత్యేకంగా 'మై మేడారం' పేరుతో యాప్‌ను రూపొందించినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మీడియాకు తెలిపింది. జాతరలో కుటుంబ సభ్యులు తప్పిపోయినా, ఇతరత్రా ఏదైనా సంఘటన జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించేందుకు, తాగునీరు, వైద్యసేవలు, వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, స్నాన ఘాట్‌లు తదితర వివరాలన్నీ యాప్‌లో తెలుసుకోవచ్చని వివరించింది.

# మీడియాపై దాడులను ఖండిస్తున్నాం

**ఏపిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణఆంజనేయులు, మారెళ్ళ వంశీకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డా. కె. హరినాథ రెడ్డి**

**జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్యులు టి.రామక్రిష్ణ. యం సాయికుమార్ నాయుడు**

**కర్నూలు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

మీడియాపై దాడులను ఖండిస్తున్నామని ఏపిజెఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామక్రిష్ణ, యం.సాయికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డా.కే. హరినాథ్ రెడ్డి, కే మధు సుధాకర్, గూడూరు గోపాల్, జి సామేలు, సుదర్శన్, నందకిషోర్, కే రాఘవేంద్ర గౌడ్, నరసింహ, మురళి పల్లె, ఉరుకుంద, గిడ్డయ్య, శ్రీనాథ్ రెడ్డి, ఆసిఫ్, ఇస్మాయిల్ తదితర నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని స్థానిక రాజవిహార్ సెంటర్లో ఉన్న ఈనాడు కార్యాలయంపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. ఈ నేపథ్యంలో కొంత ఉద్రిక్త ఏర్పడింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పాలనా యంత్రాంగానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్న మీడియా ప్రతినిధులపై చిత్ర కార్యాలయాలపై దాడులకు తెగబడడం సహేతుకం కాదన్నారు. ఈ దుశ్చర్యలు చూస్తుంటే అన్నలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యమన్నది ఉందా..? అని సందేహం తలెత్తుతోందన్నారు. సమాజంలో ఫోర్త్ పిల్లర్ ఉంటూ ప్రజా శ్రేయస్సే పరమావధిగా పని చేసే పాత్రికేయులు, పత్రికా కార్యాలయాలపై దాడులకు పాల్పడడం అనమంజనమన్నారు. దుండగులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.. రాప్తారులో ఆంధ్రజ్యోతి స్టార్ ఫోటోగ్రాఫర్ పై భౌతిక దారిన ముందే మరోసారి ఇలాంటి దుశ్చర్య చోటు చేసుకోవడం దుర్భార్గమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మీడియాపై ఇలాంటి వాదులు జరగడం అధికార యంత్రాంగం ఆనమద్దతు నిదర్శనమన్నారు.



# నాలుగు రోజులు సెలవులు



**ములుగు,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**


మేడారం మహా జాతర మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ప్రతి రెండేండ్లకోసారి జరిగే ఈ గిరిజన పండుగకు సుమారు రెండు కోట్ల మంది తరలి రానున్నారు. వనదేవతల ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు. దీంతో ములుగు జిల్లాలో జాతర జరుగనున్న నాలుగు రోజుల పాటు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. ఈ నెల 21, 22, 23, 24 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కార్యాలయాలు పనిచేయవని తెలిపింది. ఈమేరకు జిల్లా కలెక్టరు ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీచేశారు. నాలుగు రోజులపాటు విద్యాసంస్థలను మూసి వేయాలని ఆదేశించారు.

# చదువులకు ఊతమిచ్చేలా వైఎస్సార్ కళ్యాణమస్తు

- **చదువుతో పాటు..వయసు నిబంధన పెట్టాం**
- **బాల్య వివాహాలను కూడా అడ్డుకున్న ఘనత**
- **10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు చెక్కులు**
- **బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన సిఎం జగన్**

**అమరావతి,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు కింద చెక్కులను సిఎం జగన్ అందించారు. వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ.78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేసారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ దేవుడి దయతో ఈరోజు మరో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. దాదాపుగా 10,132 మంది జంటలకు మంచి చేసే కార్యక్రమం. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కార్యక్రమంలో... పిల్లలను చదవించే విషయంలో ఒక అడుగు ముందుకు వేసి, ఆ చదువులను ప్రోత్సహిస్తూ వధూవరులు ఇద్దరూ పదోతరగతి పాసై ఉండాలన్న నిబంధన పెట్టాం. దీనివల్ల ఈ స్కీంలో అర్హత రావాలంటే, ఆ మేరకు కనీస విద్యార్హత ఉండాలి కాబట్టి పిల్లలను చదివించడానికి ఈ కార్యక్రమం ప్రోత్సాహం ఇచ్చేదిగా ఉంటుంది. రెండో నిబంధన ప్రకారం.... కచ్చితంగా వధువుకు 18సంవత్సరాలు, వరుడికి 21 సంవత్సరాలు వయస్సు ఉండాలి. దీనివల్ల 15,16 సంవత్సరాలకే పదోతరగతి పూర్తయిన, 18 సంవత్సరాల కంటే ముందు పెళ్లి జరిగితే ఈ స్కీంకు అర్హత రాదు. మరోవైపు ఇంటర్‌మీడియట్ చదువుకు ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద సాయం చేస్తుంది కాబట్టి ఆ దిశగా అడుగులు వేస్తారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# నేషనల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘము విజయవాడ నగర అధ్యక్షుడి నియామకం




**విజయవాడ, ఫిబ్రవరి 20(శ్రీచక్ర) :**

నేషనల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయం నందు విజయవాడ నగర అధ్యక్షుడి గా పువ్వుల జనార్దన్ శ్రీనివాస్ నియమించడం జరిగింది.గత నాలుగు దశాబ్దాలుగా గ్రామీణ వైద్యుడిగా వాంబే కాలనీ, సింగ్ నగర్, ప్రకాష్ నగర్ పరిసర ప్రాంతాలలో ప్రజలకు ప్రాథమిక వైద్య చికిత్స చేస్తు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఎలాంటి రుసుము లేకుండా ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని ఎన్నో అవార్డులు స్వీకరించిన గ్రామీణ వైద్యుడు పువ్వుల జనార్దన్ శ్రీనివాస్ అనేక సందర్భాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందిన పువ్వులు జనార్దన్ శ్రీనివాస్ నియమించారు. నేషనల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు ఓ ప్రకటన తెలియజేశారు.

# సంసద్ మహారత్న అవార్డు గ్రహీత టిజీ వెంకటేష్ ను సన్మానించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ ఫోర్ట్ ప్రతినిధులు



**కర్నూలు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర):**

టూరిజం, నేషనల్ హైవేస్, ట్రాన్స్పోర్ట్, షిప్పింగ్, సివిల్ ఏవియేషన్, రైల్వే సేఫ్టీ, కల్చరల్, రాజ్యసభ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా 2019 నుంచి 2022 వరకు అందించిన ఆదర్శ ప్రాయమైన సేవలకు సంబంధించి 2024 సంవత్సరపు ప్రతిష్టాత్మక సంసద్ మహారత్న అవార్డు ను తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర రాజన్ చేతుల మీదుగా అందుకొని గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మూ చే అభినందనలు అందుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను మంగళవారం నగరంలోని ఆయన కార్యాలయంలో పలువురు అభినందించారు. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ ఫోర్ట్ ప్రతినిధులు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను కలిసి సంసద్ మహారత్న అవార్డు అందుకున్నందుకు ఆయనకు పూలమాలవేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ ఫోర్ట్ అధ్యక్షుడు దామెర ప్రభాకర్, సీనియర్ లయన్స్ క్లబ్ లీడర్లు డాక్టర్ బాల మద్దయ్య, దుర్గా నాగేశ్వరరావు , వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావుయాదవ్, రమణ గౌడ్ ,శ్రీనివాస బోస్, ఎన్వి నాగరాజు గుప్తా, లోకేష్, రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా టీజీ వెంకటేష్ చేసిన ఆదర్శప్రాయమైన సేవలకు ప్రతిష్టాత్మక సంసద్ మహారత్న అవార్డు అందుకోవడం అభినందనీయమని చెప్పారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అలాగే నగరానికి చెందిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి తో పాటు పలువురు నగర ప్రముఖులు సంసద్ మహారత్న అవార్డు గ్రహీత రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# మాజీ ఎంపీని సన్మానించిన బిజెపి మైనారిటీ మోర్చా సభ్యులు



**కర్నూలు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర):**

పార్లమెంటరీ కమిటీ స్టాండింగ్ చైర్మన్గా విశేష సేవలు అందించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ను జిల్లా బిజెపి మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎన్వీ ఖాన్ మాట్లాడుతూ ఆరు ప్రభుత్వ శాఖలకు సంబంధించి స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా టీజీ వెంకటేష్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కర్నూలు రైల్వే స్టేషన్ ను ఆధునీకరించడానికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారని, వారి సేవలకు గుర్తుగా సంసద్ రత్న అవార్డు లభించడం రాయలసీమ వాసులకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జోనల్ ఇంచార్జి రఫీ, మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అన్వర్ బాషా, రవికుమార్, సభ్యులు కాంతమ్మ, ముబీనా, కరీమున్నీసా, షాబీనా తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ పరిరక్షణ కోసం బాధ్యతగా పని చేయాలి

- **నూతన ప్రతినిధులకు కొప్పుల విజయ్ కుమార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, హఫీజ్ పేటలో మానవ హక్కులపై అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్, విశిష్ట అతిధులుగా నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా ఛైర్మెన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా. నోముల సంపత్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఉల్లంఘన జరిగితే జాతీయ మానవ హక్కుల కమీషన్ లో పిర్యాదు చేసి కేసు రిజిస్టర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో అడుగడుగునా హక్కుల ఉల్లంఘనకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పాల్పడుతూ ఉండడం చూస్తున్నామన్నారు.




ప్రభుత్వం నుండి జీతం తీసుకునే ఏ అధికారి అయినా, ప్రజా ప్రతినిధులు అయినా అవినీతికి పాల్పడితే లోకాయుక్తలో పిర్యాదు చేయచ్చాన్నారు. అనంతరం నూతంగా జాయిన్ అయిన వారికి గుర్తింపు కార్డులు, నియామక పత్రాలను అందచేశారు. సౌత్ ఇండియా ఛైర్మెన్ గా డా. జి. హన్మ గౌడ్, హైదరాబాద్ ప్రెసిడెంట్ గా ఎండి. బసీరుద్దీన్, వైస్ ఛైర్మెన్ గా మహమ్మద్ రషీద్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రెసిడెంట్ గా ఎండి. నసీరుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ గా ఎండి అజహర్, ట్రెజరర్ గా ఎండి గౌస్ఉద్దీన్, జాయింట్ సెక్రటరీ గా షేక్ ఇబ్రహీం, ఇసి మెంబెర్ గా సయ్యద్ అజీమ్ పాషా లను నియమించి తగిన జాగ్రత్తలు, సూచనలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, రాష్ట్ర అబ్సర్వేషన్ కమిటీ ఛైర్మెన్ మనిచరణ్, నిజామాబాద్ జిల్లా ప్రతినిధులు, నిర్మల్ జిల్లా, కరీంనగర్, మంచిర్యాల జిల్లా, హైదరాబాద్ నుండి పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

- **అమిత్‌షా వ్యాఖ్యల కేసులో బెయిల్**
- **సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత**

**లక్నో, ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా యూపీలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్.. కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నాడు బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే భాజపా. ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా.. భాజపా జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యూపీకి చెందిన భాజపా నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్ణాటక ఎన్నికల సందర్భంగా బెంగళూరులో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో విజయ్ మిశ్రా అనే వ్యక్తి సుల్తాన్‌పూర్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో సుల్తాన్ పూర్ లోని జిల్లా సివిల్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. మంగళవారం ఈకేసు విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం భారత్ జోడ్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు అమేథికి వెళ్లారు రాహుల్ గాంధీ. భారత్ జోడో న్యాయ్ యాత్ర మంగళవారంలో 38 వా రోజుకు చేరుకుంది. అమేధీ జిల్లాలో పురంత్ గంజ్ లతిరిగి ప్రారంభం అవుతుంది. ఈ యాత్ర రాయ్ మంగళవారం రాయ్ బరేలీ, లక్నో మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 24 న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఉత్తరప్రదేశ్ లోని మొరదాబాద్ నుంచి ఈ యాత్రలో చేరనున్నారు. 2024 ఏప్రిల్ మే లో లోక్ సభ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టింది. ఉత్తరప్రదేశ్ లోని అమేథీ ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోట. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ దాదాపు 55 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ కంచుకోట అమేథీని తిరిగి వశం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. అంతేకాదు భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా పార్టీలో వచ్చే లోక్ సభ ఎన్నికల వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నూతన న్యూరో ఇంటెన్సివ్ కేర్ సదుపాయం

- **న్యూరో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన**

**కర్నూలు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర):**

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో న్యూరాలజీ విభాగం లో నూతన న్యూరో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ రాయలసీమలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అయిన కర్నూలు సర్వజన ఆస్పత్రిలో 10 పడకల న్యూరో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు .ఇందులో అత్యాధునిక వైద్య సదుపాయాలు అయిన వెంటిలేటర్లు, డిఫిబ్లేటర్స్ మానిటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పక్షవాతం (స్ట్రోక్) వచ్చిన



పేషెంట్లకు, కాలు వంకర , చేతులు వంకర, ముఖం వంకర పోయిన వారికి ఈ ఆధునిక సౌకర్యాలతో వైద్యం లభించడం వలన, వారు వెంటనే కోలుకునే అవకాశం చాలా ఉందని కలెక్టర్ తెలియజేశారు. ఈ సదుపాయం రాష్ట్రంలోనే మొట్టమొదట కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకట రంగారెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్, కార్డియోతొరాసిక్ సర్జన్ ప్రభాకర్ రెడ్డి, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, న్యూరాలజీ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రెడ్డి, న్యూరాలజీ విభాగం డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా

- **ఇందిరాగాంధీ నగర్లో సాగిన టి.జి భరత్ భరోసా యాత్ర**

**కర్నూలు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర):**

తాను అధికారంలోకి వచ్చాక కర్నూల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలన్నీ అందిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ హామీ ఇచ్చారు. మంగళవారం నగరంలోని 43వ వార్డు ఇంధిరాగాంధీ నగర్, పి.వి నరసింహారావు నగర్‌లో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు తమకు సొంత ఇల్లు లేవని, పింఛన్ తీసేశారని, డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని, విద్యుత్ సమస్యలు ఉన్నాయని టి.జి భరత్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు చాలా మందికి అందడం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక అర్హులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. విద్యుత్, డ్రైనేజీ సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తామన్నారు. ఏ వీధికి వెళ్లినా ప్రజలు ఇవే సమస్యలు చెబుతున్నారన్నారు.



కర్నూల్లో ఉన్న నాయకుడు సరైన వ్యక్తి అయితే ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఎందుకు ఉంటాయని ఆయన ప్రశ్నించారు. అందుకే ప్రజాసేవ చేసేందుకు వచ్చిన తనకు ఓటు వేయాలని కోరారు. ఇక చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువతకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. తనకున్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, యేసు, నాగేశ్వరరావు చౌదరి, రవి కుమార్ రెడ్డి, అశోక్, యూ.సి వెంకటేష్, లలితమ్మ, చంద్రశేఖర్, భాగ్యమ్మ, హనుమంతరావు చౌదరి, వెంకటేష్, రాము, అంజి, భాస్కర్, నరేష్, వీరన్న, సునీల్, ఈశ్వరయ్య, జనసేన పార్టీ రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, సీనియర్ నాయకులు, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి చక్రస్థానంతో ముగిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు





- కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్
- ప్రతి సంవత్సరం ఇలాగే చక్రస్నానం రోజు ఆకాశంలో ప్రదక్షిణ చేసిన గరుడ పక్షి

**కర్నూలు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర) :**

కర్నూల్ నగరంలోని సంకల్ బాగ్ లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు స్వామివారి చక్రస్నానంతో వైభవంగా ముగిశాయి .ఈనెల 10వ తేదీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ద్వ జారోహణ చేసి ప్రారంభించారు. పది రోజుల విశేష పూజా కార్యక్రమాల అనంతరం మంగళవారం నాడు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను స్వామివారి చక్రస్నానం కార్యక్రమం తో వైభవంగా ముగించారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి పవిత్ర తుంగభద్రా నదిలో చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే స్వామివారి చక్రస్నానం జరుగుతుండగా ఆకాశంలో గరుడ పక్షి ప్రదక్షిణలు చేసి ఈ ప్రాంత విశిష్టతను మరోసారి చాటింది. ప్రతి సంవత్సరం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు జరిగే ద్వజారోహణ సందర్భంగా, ముగింపు రోజు జరిగే స్వామివారి చక్రస్నానం సందర్భంగా ఆకాశంలో గరుడ పక్షి ప్రదక్షిణలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే ఈరోజు జరిగిన స్వామివారి చక్రస్నానం సందర్భంగా గరుడ పక్షి ప్రదక్షిణలు చేయడాన్ని తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల నిర్వాహకులు కళ్ళే చంద్రశేఖర శర్మ, మనోహర్రావు, రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలు వారి చక్రస్థానం కార్యక్రమంతో విజయవంతంగా ముగిశాయని తెలిపారు. పది రోజులపాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని వివరించారు. ఆలయ బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు జరిగిన ధ్వజారోహణ, ముగింపు సందర్భంగా జరిగిన చక్రస్నానం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే గరుడ పక్షి ప్రదక్షిణాలు చేసి ఆలయ విశిష్టతను చాటింది అని చెప్పారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడానికి సహకరించిన రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కుటుంబ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో మూడు గడ్డి వాములు దగ్ధం

- లక్ష రూపాయల ఆస్తి నష్టం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో మంగళవారం అగ్ని ప్రమాదం సంభవించి బోయ గుంటెప్ప, మజ్జిగ చిన్న హనుమంతుకు చెందిన మూడు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. దీంతో లక్ష రూపాయల దాకా ఆస్తి నష్టం సంభవించింది. మూగజీవుల కోసం గడ్డి కొనుగోలు చేసి బోయ గుంటెప్ప, మజ్జిగ చిన్న హనుమంతు గ్రామ శివారుల్లోని గడ్డి వాములు వేసుకున్నారు. అయితే గడ్డి వాములకు మంటలు రేగాయి. చుట్టుప్రక్కల వారు అప్రమత్తమై ఎమ్మిగనూరులోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోగా మూడు గడ్డి వాములు మంటల్లో బూడిద అయ్యాయి. మంటలు పక్కవాటికి వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు. కళ్ల ముందే పశువుల కోసం ఏర్పాటు చేసుకొన్న గడ్డి వాములు మంటల్లో కాలిపోతుండడంతో రైతులు కంట తడి పెట్టారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందో ఎవరికీ అంతు చిక్కడంలేదు. సమాచారం తెలుసుకున్న వీఆర్వో విక్రమ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి ప్రాథమిక నివేదికను తహసీల్దార్ సురేష్ బాబుకు సమర్పించారు.

## వాటర్ మిలన్ సాగుతో నష్టపోయిన రైతులకు పరిహారం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామానికి చెందిన రైతులు దాసరి శ్రీనివాసులు, బొగ్గుల క్రాంతికుమార్ రబీలో వాటర్ మిలన్ సాగు చేసి విత్తన లోపంతో నష్టపోయిన సంగతి విదితమే. అయితే టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులోని శ్రీ గణేష్ ట్రేడర్స్ హైబ్రీడ్ సీడ్స్ దుకాణ యజమానితో మాట్లాడి ఇరువురి రైతులకు 80 వేల రూపాయలు పరిహారం ఇప్పించారు. మంగళవారం రైతులకు రమాకాంతరెడ్డి పరిహారం అందజేశారు.

## నాగలాపురం సుంకులమ్మ దగ్గర గౌరు వెంకటరెడ్డి



**కల్లూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొన్న నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ శ్రీ గౌరు వెంకట రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి ,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ గారు కల్లూరు అర్బన్ ఉపాధ్యక్షుడు పెద్ద బీచుపల్లి పాల్గొన్నారు

## సరైన నాయకుడు ఉంటే పరిశ్రమలు తరలివస్తాయి



- టిడిపి ఇంచార్జి టి.జి భరత్

**కర్నూలు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర):**

సరైన నాయకుడు ఉంటేనే పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో ఓటు ప్రాముఖ్యత.. విద్యార్థుల భవిష్యత్తు అనే అంశంపై ఆయన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేస్తే కర్నూలు ప్రజలకు ఎలా మేలు జరుగుతుందో టి.జి భరత్ వివరించారు. ఒక పారిశ్రామికవేత్తగా కర్నూలుకు కంపెనీలు తెస్తానని, కర్నూల్‌ను విజన్‌తో ఎంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, వైద్యం, ట్రాఫిక్ సమస్యలకు చక్కటి పరిష్కారం చూపిస్తానన్నారు. అర్హులకు సంక్షేమం, అందరికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కర్నూల్లో తాను గెలిచి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ మేలు జరుగుతుందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రభుత్వంలో అమలుచేసిన విధానాలను శుద్ధి చేస్తామన్నారు. పేదలకు ఎంతో ఉపయోగకరమైన అన్నా క్యాంటిన్లను మళ్లీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సోమిశెట్టి నవీన్, అబ్బాస్, నంద్యాల నాగేంద్ర పాల్గొన్నారు.

## నూతన విగ్రహాలు ఊరేగింపు





**పెద్దకడబూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామ శివారులో వెలసిన శ్రీ పాతూరు ఆంజనేయస్వామి ఆలయంలో నూతనంగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని సాలె పుష్పవతి, నాగరాజు దంపతులు శివలింగం, నందీశ్వరుడు, మహాగణపతి విగ్రహాలను చేయించి ఆలయ పెద్దలకు విరాళంగా అందజేశారు. దాతలు చేయించిన విగ్రహాలను గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం నుండి గ్రామ పురవీదుల గుండా కళసాలతో, మేళతాళాలతో ఊరేగింపుగా శ్రీ పాతూరు ఆంజనేయస్వామి ఆలయం వద్దకు తీసుకెళ్లారు. ఆలయ అర్చకులు బసవరాజుస్వామి శ్రీ పాతూరు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారికి జలాభిషేకంతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు కేజీ లింగన్న, జెల్లి హనుమన్న, బైయప్ప, గోపాల్, మల్కాపురం ఈరన్న, గుంటెప్ప, రామాంజిని, జెల్లి రామాంజిని, కిష్టప్ప, వెంకటేశులు, అధిక సంఖ్యలో శివస్వాములు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంళం గ్రామానికి యల్లప్ప (44) అనే రైతు అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. మృతుడు తనకున్న ఒక ఎకరంతోపాటు 5 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయ సాగు చేసేవాడని, అయితే గత కొన్నేళ్లుగా సరియైన దిగుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు వెల్లడించారు. వ్యవసాయ సాగులో పూర్తిగా నష్టపోయి సుమారు 9 లక్షల రూపాయలు దాకా అప్పులు కావడంతో మనస్తాపానికి గురై ఈ నెల 17న పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా బంధువులు ఆదోనిలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించినట్లు తెలిపారు. యల్లప్ప పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేశారని, కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు, మృతునికి భార్యా, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నట్లు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో.. జరిగే విధంగా అందరూ టీంవర్క్ చేయాలి

- కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు

**కర్నూలు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర) :**

జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని సబ్ డివిజన్ డిఎస్పీలు, సిఐలతో కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు మాట్లాడుతూ అందరూ టీమ్ వర్క్ గా పని చేసి ఎన్నికలను ప్రశాంతంగా, శాంతియుత వాతవరణంలో జరిగే విధంగా చూడాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించాలి. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలి. మద్యం, డబ్బు, బార్డర్ చెక్ పోస్టుల వద్ద అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ నేరాల రికవరీ , రోడ్డు ప్రమాదాలు, రాత్రి గస్తీ, సెక్టార్ మొబైల్స్, నాన్ బెయిలబుల్ వారెంట్స్, మర్డర్ కేసుల ముద్దాయిల అరెస్టు పెండింగ్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుధాల లైసెన్సుల డిపాజిట్లు, రౌడీ షీటర్స్ , ట్రబుల్ మాంగర్స్ , సమస్యాత్మక గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున జిల్లాలోని పోలీంగ్ లోకేషన్స్, సిసి కెమెరాలు, ఫ్యాక్షన్ గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలలో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ మాట్లాడుతూ నేరాలను, రోడ్డు ప్రమాదాలను బాగా తగ్గించాము. కర్నూలు రేంజ్ డిఐజి గారి ఆదేశాలతో ఎన్నికలను ప్రశాంత వాతవారణంలో జరిగే విధంగా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఏ చిన్న పాటి సంఘటన చోటు చేసుకున్నా వెంటనే టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, డిఎస్పీలు విజయ శేఖర్, శివనారాయణస్వామి, సీతరామయ్య, ట్రైనీ డిఎస్పీ భావన, సిఐలు పాల్గొన్నారు.





# ఫైర్ సేఫ్టీ లేని ఫ్యాక్టరీలు, మాల్స్‌పై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య

**కడప సిటీ, ఫిబ్రవరి 21 (శ్రీచక్ర) :**

కడప నగరం వ్యాప్తంగా ఫైర్ సేఫ్టీ లేని ఫ్యాక్టరీలు మాల్స్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఫైర్ సేఫ్టీలు మెజర్మెంట్స్ పాటించకుండా, కార్మికుల ప్రాణాలు రిస్క్ లో పెడుతున్న యాజమాన్యాలపై అధికారులు కొరడా ఝులిపించాలని ఆయన అన్నారు.ఏదో ఒక ప్రమాదం జరిగితే తప్ప అధికారులు ఇన్స్పెక్షన్ చేసి ఫ్యాక్టరీలు కానీ, మాల్స్ కానీ ,హాస్పిటల్స్ కానీ వాటి పైన చర్యలు తీసుకునే దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో ఒకటి జరిగి అందులో పని చేస్తున్న కార్మికుల ప్రాణాలు పోతే తప్ప మీరు



స్పందించరా అని ప్రశ్నించారు.నగరంలో ఉన్న ఫ్యాక్టరీలు మాల్స్లో కనీసం 40% అన్నా ఫైర్ సేఫ్టీలు ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారుల స్పందించి ఫైర్ సేఫ్టీలు పాటించని ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలోకార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్, టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబుల్లా, జిల్లా నాయకులు ఇమ్రాన్, అనిల్, సాయి, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తాను నా జీవితంలో రక్తపాతం చేయలేదు భవిష్యత్తులో కూడా చేయను

- ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20, (శ్రీచక్ర) :**


తాను నా జీవితంలో రక్తపాతం చేయలేదు భవిష్యత్తులో కూడా చేయనని ఎమ్మెల్యే రాచమల్లు ప్రమాణం చేస్తామన్నారు. మంగళవారం స్థానిక 4వ వార్డులో ప్రచారం అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు కేవలం ప్రజా సేవ చేసిన వారినే నమ్ముతారని స్పష్టం చేశారు. ప్రజా సేవ చేసిన వారినే రానున్న ఎన్నికలలో గెలిపించాలని కోరాతమన్నారు. వరదరాజులరెడ్డి తాను దేవుని మాన్యం స్వాహా చేశానని చెప్పి చివరకు మాట మార్చి రోడ్డు వేశానని ఒప్పుకొన్నారని, ఇంతవరకు సంతోషమని, కానీ తిరిగి తాను స్వాహా చేసే యత్నం చేయడం సరికాదన్నారు. 2005లో వరదరాజులరెడ్డి అల్లుడు రామచంద్రారెడ్డి ఆ భూమిని స్వాహా చేశారని తమ వద్ద ఆధారాలున్నాయని తెలిపారు. ఇది అబద్ధమైతే ప్రమాణం చేయాలన్నారు. విజయవాడ బ్రాహ్మణుని హత్య విషయములో, డిఎడబ్ల్యూ కాలేజీ విషయములో వరదరాజులరెడ్డి ప్రమేయం లేకుంటే ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. వరద సిద్ధాంతాలు తెలిసే ఆయనను వ్యతిరేకించానన్నారు. ప్రజాసేవ చేసిన వారికే ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలు నిజానిజాలు గుర్తించి ఓటేస్తారన్నారు.

# వైసీపీ పాలన చూసి పార్టీలోకి ఆకర్షితులవుతున్న ప్రజలు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20, (శ్రీచక్ర) :**

వైసీపీ పాలన చూసి ప్రజలు పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృతనగర్ లో పెట్లు సుబ్బయ్య దాదాపు 250 కుటుంబాలతో ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అమృతనగర్ అభివృద్ధి జరిగిందని గుర్తించడం ఆనందకరమన్నారు. ఇక్కడ మరింత అభివృద్ధి జరగాల్సి వుందన్నారు. మౌలిక సదుపాయాలు, కాలువలు, రోడ్లు రావాల్సి వుందని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి చూసి తనకు రెండు సార్లు ఇచ్చిన దాని కన్నా అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పెట్లు సుబ్బయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించారని తెలిపారు. ఆయన హయాంలో రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. వైసీపీ ని తిరిగి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, కౌన్సిలర్ వరికకూటి ఓబుల్ రెడ్డి, జిల్లా జెసిఎస్ కో-ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, లారీ ఓనర్ అసోసియేషన్ సెక్రెటరీ సురేంద్ర నాథ్ రెడ్డి(సూరి), పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, పూసల సంఘం



డైరెక్టర్ వెంకటరమణ, నాటక అకాడమీ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, దేవాంగ సంక్షేమ సంఘం డైరెక్టర్ రాగ నరసింహులు, ఎంపీటీసీ శ్రీనివాసులు, పేరం బ్రహ్మానంద రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు మోష, లక్ష్మీనారాయణ రెడ్డి, చికెన్ బాష మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో చంద్రబాబుని గెలిపిస్తాం టిడిపి జెండాను ఎగరవేస్తాం

- టిడిపి నాయకులు కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20, (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ను గెలిపించుకుని, టిడిపి జెండాను ఎగరవేస్తామని టిడిపి నాయకులు కొండారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత అద్భుతమైన రాజధాని నిర్మించాలని చంద్రబాబు ప్రయత్నించారని, 50 వేల ఎకరాలు ప్రజల వద్ద నుంచి సేకరించడం అనేది ప్రపంచంలో ఎవ్వరు చెయ్యలేని గొప్ప పని అని వివరించారు. అందరికి ఆమోదయోగ్యమైన ప్రాంతం అమరావతిని రాజధానిగా నిర్ణయించారని గుర్తు చేశారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధి తిరోగమనం అవుతుందని విమర్శించారు. దేశానికి ఒక రాజధాని ఉంటే రాష్ట్రానికి మాత్రం మూడు రాజధానులు ఎందుకని ప్రశ్నించారు. అమరావతి రాజధాని పూర్తి అయితే చంద్రబాబు చిరస్థాయిలో నిలబడిపోతాడానే అడ్డుకున్నారని తెలిపారు. ఇవన్నీ ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- యువజన కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు

**కడప సిటీ, ఫిబ్రవరి 21(శ్రీచక్ర) :**




రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీఎస్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పి.సి.సి.అధ్యక్షురాలు వై యస్ షర్మిలా రెడ్డి నేతృత్వంలో ఈ నేల22న విజయవాడలో జరిగే సచివాలయ ముట్టడి కార్యక్రమానికి జిల్లా నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, అలాగే సచివాలయం ముట్టడితో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరిపిస్తామని ఆయన అన్నారు. గతంలో ఎన్నికలకు ముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మాయ మాటలు చెప్పి, ఓట్లు వేయించుకొని, అధికారంలోకి రాగానే వాటిని తుంగలోకి తొక్కారు. మరోసారి వైసిపి పార్టీ అధికారంలోకి వస్తే ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతాయన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్ మరి కొందరు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం

**కడప సిటీ, ఫిబ్రవరి 21(శ్రీచక్ర) :**

ఈరోజు కడప జిల్లాలోఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా రామావత్ జగన్ రాథోడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శివా నాయక్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీ ఆదివారం కదిరి నగరంలో జిల్లా పరిషత్ స్కూల్ కాంపౌండ్ లో లక్ష మందితో బంజారాల గర్జన సభను కడప జిల్లా అన్ని తాండాలల నుంచి బంజారాలు పాల్గొని జయప్రదం చేయాలనీ, అదేవిదంగా మన బంజారాల సమస్యల పైన రాజకీయ, వైద్యం, విద్య, ప్రజా సమస్యలు, ఉద్యోగుల సమస్యల పైన ప్రభుత్వం కి వివరణ ఇవ్వాలని,వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, సామాన్య బంజారాలు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు, రాష్ట్రంలో బంజారాలు అన్ని విధాలా ఎదగాలానే ఆలోచనతో తలపెట్టినఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా మాజీ అధ్యక్షులు వెంకట స్వామి నాయక్, జిల్లా యువజన నాయకులు కృష్ణ నాయక్, బీడీ నాయక్, గోపి నాయక్, రాజా నాయక్, విష్ణు నాయక్, తదితరులు పాల్గొన్నారు



# అశేష జనవాహినితో నాలుగో వార్డ్ లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

అశేష జన వాహినితో 4 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ వరుకుట్టి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డులో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థిగా తనను, ఎంపీ గా అవినాష్ రెడ్డి ని మరియు సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని మరో మారు గెలిపించాలని ఆయన, వారి సతీమణి రాచమల్లు రమాదేవి, కుమారుడు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, వారి సతీమణి పాతకోట కృష్ణవేణి అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాము ప్రచారం కోసం ఏ వార్డుకు వెళ్లినా ప్రజాదరణ



లభిస్తోందన్నారు. రాష్ట్రంలో జగన్ సంక్షేమ పాలన, నియోజకవర్గంలో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి తమని ఏకపక్షంగా గెలిపించేందుకు సిద్దంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి నాగరాజు, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా జేసిఎస్ కో ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రా రెడ్డి, వార్డు ముఖ్య నాయకులు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్లను దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20,(శ్రీచక్ర) :**

ప్రతిపక్ష పార్టీలు వాలంటీర్లపై విష ప్రచారం చేస్తున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక ఎంపిడీవో కార్యాలయంలో వాలంటీర్లకు సేవా అవార్డులు అందజేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రొద్దుటూరు లోని దాదాపు 93,000 ఇళ్లకు అవసరాల ప్రకారం సహాయం చేసే వారు వాలంటీర్లని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందించేవారు వాలంటీర్లని వివరించారు. వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి వాలంటీర్ల కృషి ఎంతో వుందన్నారు. మే ఆఖరి లోపు ప్రతిపక్షాలకు, ప్రపంచానికి తెలియనుందని అన్నారు. ప్రొద్దుటూరు లోని దాదాపు 5లక్షల మంది ప్రజలను ఎంపిడీవో, కమిషనర్, తహసీల్దార్, ఎమ్మెల్యే అయిన తామే చూసుకోవాల్సి వుండేదని, కానీ జగన్ ప్రభుత్వంలో వినూత్న ఆలోచనలతో సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థ ప్రవేశ పెట్టి 50 ఇళ్లకు సేవ చేసేలా పాలన వేగవంతం చేశారన్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా ఇంటి వద్దకే సేవలు, సంక్షేమం వాలంటరీ వ్యవస్థ అందిస్తోందన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం సేవా రత్న, సేవా వజ్ర, సేవా మిత్ర అవార్డులతో సత్కరిస్తుంటే ప్రతిపక్షాలు వాలంటీర్లని దూషిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, జడ్పీ వైస్ ఛైర్మన్ జేష్ఠాది శారద, ఎంపిడీవో, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపులకు ఆడిటింగ్ పేరుతో పెనుబారం మోపటం తగదు

**ఏఐటీయూసీ కెసి బాదుల్లా**

**కడప సిటీ, ఫిబ్రవరి 21 (శ్రీచక్ర) :**

స్వయం పొదుపు సంఘాలుగా ఏర్పడి బ్యాంకుల సహాయంతో ఉపాధి పొందుతున్న డ్వాక్రా సంఘాలపై ఆడిటింగ్ పేరుతో భారాలు మోపాలనే ఆలోచనను మెప్మా, వెలుగు డిపార్ట్మెంట్ అధికారులు విరమించుకోవాలని ఎఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లా విజ్ఞప్తి చేశారు.మంగళవారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అని చెప్పేమెప్మా,వెలుగుడిపార్ట్మెంట్ అధికారులు సర్కులర్ కానీ, మెసేజ్ గాని ముందస్తు చెప్పా పెట్టకుండాఆర్పీల,యానిమేటర్ల పై 2015 సంవత్సరం నుంచి డ్వాక్రా గ్రూపులకు వారంలోగా ఆడిటింగ్ పూర్తి చేయాలని ఒత్తిడి తీసుకురావడం వెనుక ఆంతర్యం ఏమిటోఅర్థంకావడం లేదన్నారు. ఎన్నికలనోటిఫికేషన్ వస్తున్నసందర్భంలో హడావుడిగా డ్వాక్రాగ్రూపులుదగ్గరదాచుకుని ఉన్న డబ్బులు వివరాలు ఎందుకుతెలుసుకోవాల్సివస్తుందో అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆడిటింగ్ కూడా ఒక్క ఆడిటర్ దగ్గరనే చేయించాలని డ్వాక్రా గ్రూపు నుంచి 250రూపాయలు డబ్బులు వసూలు చేయాలని, 2015 సంవత్సరము నుంచి బ్యాంకు స్టేట్మెంట్ కొరకు 1000 రూపాయలు ఖర్చుఅవుతుందని జిల్లాలో సుమారుగా 7500 గ్రూపులుసంబంధించినడబ్బులు ఎవరి ప్రయోజనాల కొరకు ఖర్చవుతున్నట్లు,డ్వాక్రా గ్రూపుల మహిళలుకు పలు అనుమానాలకు తావిస్తున్నదని తెలిపారు. మహిళలను కూడగట్టి, పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి వాటి బాధ్యతలను నిరంతరం శ్రద్ధతో నిర్వహిస్తున్నారని, 18 రకాల మొబైల్ యాప్స్ ద్వారా ఆన్లైన్, ఆఫ్లైన్ వర్క్‌తో పనిభారం తీవ్రమైందని పేర్కొన్నారు. మొబైల్స్, నెట్ బ్యాలెన్సు ఇవ్వకపోవడంతో సొంత డబ్బులే ఖర్చు చేస్తున్నారని, డ్వాక్రా సభ్యులతో మహిళా మార్టుల్లో సరుకుల కొనుగోళ్లకు టార్గెట్స్ పెట్టి విఒఎలతో బలవంతపు అమ్మకాలు చేయిస్తున్నారని అన్నారు. ఆర్పిలకు వేతన గ్యారెంటీ కూడా లేదని, పెర్ఫార్మెన్స్ పేరుతో కొద్ది అమౌంట్ మాత్రమే చేతిలో పెడుతున్నారని వివరించారు. బ్యాంకు అకౌంట్ సరిగ్గా లేవన్న పేరుతో గత ఏడు నెలల నుంచి డ్వాక్రా గ్రూపులకు ఇచ్చిన లోన్ల ఆన్లైన్ చేయించకుండా వీరికి భవిష్యత్తులో వచ్చే రుణమాఫీ అర్హత లేకుండా చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా రెండున్నరవేల మందికి చాలా కాలంగా వేతనాలు వేయలేదని, ఆ బకాయిలు చెల్లించాలని, పొదుపు సంఘాలకు రూ.5 లక్షలకు వడ్డీ రాయితీ ఇవ్వాలని, రూ.20 లక్షల వరకు సున్నా వడ్డీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా సభ్యులతో బలవంతపు కొనుగోళ్లు చేయించొద్దని హితవు పలికారు.

# అధికారుల బదిలీలపై అసత్య ప్రచారం

- నిబంధనలకు లోబడే బదిలీలు

**కొండేపి, ఫిబ్రవరి 20(శ్రీచక్ర) :**

కొండపి నియోజకవర్గంలో అధికారుల బదిలీలపై కొన్ని పత్రికలను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే స్వామి చేస్తున్న అసత్య ప్రచారాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఒక ప్రకటనలో ఖండించారు. ముఖ్యంగా సింగరాయకొండ తహసీల్దార్ నియామకంపై తప్పుడు ప్రచారం చేస్తూ అధికారుల్లో అభద్రత భావం పెంచి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం మంచిది కాదని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాలమేరకు జిల్లా కలెక్టర్ అన్ని నిబంధనలను పరిగణనలోకి తీసుకొని బదిలీలు చేపడతారని అన్నారు. ఇందులో రాజకీయ ప్రమేయం ఉండదన్న విషయం తెలియకపోవటం విచారకరం అన్నారు. అధికారులు ఎన్నికల విధుల్లో వారి విధులను నిబంధనల ప్రకారం అమలు చేస్తారు తప్ప ఏమి చేస్తారని అనుకూలమైన వారిని తెచ్చుకుంటున్నారని ఆరోపణలు చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఏదోఒక



అబద్ధాన్ని మీకున్న ఎల్లోమీడియా ద్వారా పదే పదే చెప్పినంత మాత్రాన అది వాస్తవమై పోదు అన్నారు. ప్రజలకు ఎవరేంటో తెలుసునని వాస్తవం గ్రహించగలరని వాళ్ళను అమాయకులుగా భావించటం తగదని హెచ్చరించారు.

## డాక్టర్ రామచంద్రారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

**కందుకూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఒంగోలు నగరంలోని జిమ్స్ హాస్పటల్ యజమాని డాక్టర్ రామచంద్రా రెడ్డి కుట్రపూరితంగా ఇనుపరాడ్డుతో దాడిచేయగా అతని అనుచరులు కత్తులతో తీవ్రంగా దాడిచేసి హత్యాయత్నం చేయడాన్ని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఖండించారు. శ్రీనివాసరెడ్డిపై దాడిచేసిన డాక్టర్ రామచంద్రా రెడ్డి , వారి అనుచరులపై హత్యాయత్నం కింద కేసు నమోదుచేసి తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను మోషే డిమాండ్ చేశారు.శ్రీనివాసరెడ్డి త్వరగా కోలుకొని ప్రజాజీవితంలోకి రావాలని మోషే ఆకాంక్షించారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు



**ఎర్రగొండపాలెం, ఫిబ్రవరి 20(శ్రీచక్ర) :**

త్రిపురాంతకం మండలం జి ఉమ్మడివరం పంచాయతీ గుట్లపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు షూరిటీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు. ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో. లో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక .మహాశక్తి. పథకం ద్వారా మహిళలకు మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు .ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ తెల్లమేకల ప్రసాద్ తో పాటు 22 వైసీపీ కుటుంబాలు టిడిపి . అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు. సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎరిక్షన్ బాబు. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారికి పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఔటర్‌పై కారు బోల్తా: ఒకరు మృతి


**హైదరాబాద్,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

నార్సింగ్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది... మంగళవారం తెల్లవారుజామున కారు బీభత్సం సృష్టించింది. అవుటర్ రింగ్ రోడ్డుపై నుంచి కిందకు పడిపోయింది. అవుటర్ రింగ్ రోడ్డుపై నుంచి అత్యంత వేగంగా వచ్చిన కారు.. అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఒకరు మృతి చెందగా.. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కారు ప్రమాదానికి అతివేగమే కారణంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న నార్సింగ్ పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని సమీక్షించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, క్షతగాత్రలును కూడా సమీప ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా కారులో ప్రయాణిస్తున్నవారందరూ యువకులే.. గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డిపై హత్యాయత్నం చేసిన దుండగులను శిక్షించాలి

- ప్రజాస్వామ్యంపై పట్టు కోల్పోయిన రాష్ట్ర ప్రభుత్వం ఏలూరి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు


**పామూరు, ఫిబ్రవరి 20(శ్రీచక్ర) :**



రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై హత్యాయత్నం కు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రకాశం జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని, ఎప్పుడు ఎవరి మీద ఎలాంటి దాడులు జరుగుతాయోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారనీ ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రోజురోజుకి దిగజారిపోతూ , ప్రభుత్వం పై ప్రజల్లో అభద్రతాభావం ఏర్పడిందని ఆయన అన్నారు.

## జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

- ఆత్మకూరులో వెలువెత్తిన నిరసన హోరు







**మర్రిపాడు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా ఉంటూ పని చేస్తున్న జర్నలిస్టులు జర్నలిస్టు ఫోటోగ్రాఫర్లు పై కొందరు గుండాలు రాజకీయ నాయకుల అండతో దౌర్జన్యాలు చేస్తూ భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదనీ ఏపీ ఎంఎఫ్ యూనియన్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలో ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్ పై కొందరు వ్యక్తులు దాడి చేయడం పట్ల నిరసనగా ఆత్మకూరు పట్టణంలో పట్టణంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, ల ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బిఎస్ఆర్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఒక వినతి పత్రం అందజేసి దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేయడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యవాదులందరూ దీన్ని ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, యూనియన్ నాయకులు వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి వెంకటేశ్వర్లు, షకూర్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధిష్టానం నుంచి గంటా రమణయ్యకు పిలుపు..?

- వచ్చేవారం వైయస్ షర్మిల రెడ్డి తో బేటి కానున్న గంటా...?

**పామూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**



ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసీపీ నాయకులు గంటా రమణయ్యకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం పామూరు మండలంలో ప్రచారం జరుగుతుంది. ఈ సందర్భంగా శ్రీ చక్ర ప్రతినిధి గంటా రమణయ్యను వివరణ కోరగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నుంచి తనకు ఆహ్వానం వచ్చిందని, త్వరలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డితో భేటీ కానున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం కనిగిరి నుంచి పోటీ చేయమన్నట్లు సంకేతాలు పంపారని, వారం రోజులు తర్వాత తన నిర్ణయం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియపరిస్తానని అన్నట్లు తెలిపారు.

## జూపూడి ప్రవర్తనలో మారుపు రాకపోతే దళితులే నిన్ను బహిష్కరిస్తారు

- మాదిగ రాజ్యాంగ పోరాట సమితి అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాదిగ

**ప్రకాశం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**



రాజకీయ వ్యామోహంతో, పదవుల కోసం పాకులాటలో పడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానిస్తే నీకు రాజకీయంగా.. పుట్టగతులుండవు అని మాదిగ రాజ్యాంగ పోరాట సమితి అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాదిగ ప్రభుత్వ న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకం రావును హెచ్చరించారు. సోమవారం ఆయన మాకు డబ్బులు మాత్రమే ముఖ్యం, అంబేద్కర్ పేరు ముఖ్యం కాదంటూ జూపూడి చేసిన వ్యాఖ్యలు దళితుల ఆత్మగౌరవాన్ని అగౌరవపర్చటమే అని అభివర్ణించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును మార్చి, జగన్ వీదేశీ విద్యా కానుకగా సిఎం పేరు పెట్టుకోవడం పూర్తిగా ఆక్షేపనీయమని చెప్పారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా అమలులో ఉన్న 27 రకాల సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపివేసి, చట్టబద్ధమైన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళిత, గిరిజనులకు తీరని అన్యాయం చేశారని చెప్పారు. దళితుల ఆర్థిక చేయూత కోసం ఇచ్చే బ్యాంకు లింకేజీ రుణాలు, కార్పోరేషన్ ద్వారా ఇచ్చే రుణ సహాయం, భూమి కొనుగోలు పథకం తుదకు కులాంతర వివాహాల ప్రోత్సాహాలు కూడా లేకుండా చేశారన్నారు. ముఖ్యమంత్రి వెంట బస్సుల్లో, సభల్లో ఊరేగుతున్న విషయాన్ని మరిచిపోయారా? అంటూ నిగ్గదీశారు. దళితుల చెవుల్లో పూలు పెట్టినా వినేందుకు ఎవ్వరూ సిద్ధంగా లేరని, వెంటనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని గడ్డం భాస్కర్ మాదిగ డిమాండ్ చేశారు.

## జూపూడి ప్రభాకరావు అంబేద్కర్ ద్రోహి




**ఒంగోలు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో జైజనం పార్టీ ఆంధ్రప్రదేశ్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావబత్తిన.రాంబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి17వ తేదీ మచిలీపట్నంలో వైఎస్ఆర్సిపి పార్టీ సామాజిక న్యాయ సలహాదారుడు అయినటువంటి జూపూడి ప్రభాకర్ రావు అంబేద్కర్ విదేశీ విద్య దీవెన పథకం పేరును వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరుగా మార్చడం తప్పు కాదని జగన్మోహన్ రెడ్డి గారు 50 లక్షలు మరియు కోటి 25 లక్షలు విద్య దీవెన పథకానికి పెంచినారని మాకు డబ్బులు ముఖ్యం అంబేద్కర్ పేరు తీసేసిన పర్వాలేదని మాట్లాడటం ఆయన బానిసత్వానికి నిదర్శమని అంబేద్కర్ ను అవమానిచ్చి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని జై జనం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షం లో జూపూడి ప్రభాకర్ ఎక్కడ పర్యటించిన ఆయన్ని అడ్డుకుంటామని జై జనం పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం. చెల్లి బాలకృష్ణ కుంచాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి బస్సుకిందపడ్డ టెక్కీ మృతి

**హైదరాబాద్,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

బైక్ అదుపు తప్పి ఆర్టీసీ బస్సు వెనక చక్రాల కింద పడి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ, ఆటోనగర్‌కు చెందిన ఆకుల సాయికృష్ణ(26) గచ్చిబౌలి జనార్దన్‌హిల్స్‌లోని సునీతా రెడ్డి లగ్జరీ మెన్స్ హాస్టల్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం అతను బైక్‌పై డీఎల్ఎఫ్ వైపు వెళుతుండగా, రాయదుర్గం నుంచి డీఎల్ఎఫ్ వైపు వస్తున్న హెచ్‌సీయూ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో బైక్ అదుపు తప్పి కింద్దపడ్డాడు. బస్సు వెనుక చక్రాలు అతడి తలమీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేద్దాం : డాక్టర్ చప్పిడి

**కాజులూరు, ఫిబ్రవరి19(శ్రీచక్ర) :**

నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేద్దామని విద్యార్థులకు శారీరా దారిద్యం, మానసిక ఉల్లాసం కలిగించేవి క్రీడలేనని మోడరన్ వెంటాధలం రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం సీనియర్ నాయకులు డాక్టర్ చప్పుడు వెంకటేశ్వరరావు అన్నారు. ముంబై హోస్టింగ్ ఇంటర్నేషనల్ హోటల్లో మోడరన్ పెంటాతలాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సంధ్య పాలేకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ చప్పిడి తెలియ చేశారు. వచ్చే నేషనల్ గేమ్స్‌లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి జాతీయ, అంతర్జాతీయ క్యాలెండర్లకు సంబంధించి పలు అంశాలను చర్చించి తీర్మానం చేసారు.. నేషనల్ గేమ్స్ జరిపించుటకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం ముందుకు వచ్చిన సందర్భంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని జబల్పూర్ లో లేజర్ రన్ ఛాంపియన్షిప్ బెంగళూరులో లేజర్ రన్ సిటీ టూర్, జాతీయ అంతర్జాతీయ కోచ్ లకుశిక్షణ కార్యక్రమం టైం టేబుల్ కూడా నిర్ణయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి విఠల్ సింగర్ కర్ కోశాధికారి ఆర్ కృష్ణయ్య వివిధ రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొన్నారు.




## రాప్తాడు సిద్ధం సభలో రిపోర్టర్‌పై జరిగిన దాడిని ఖండించిన బియన్ కండ్రిగ జర్నలిస్ట్ యూనియన్




**బియన్ కండ్రిగ, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా బి యన్ కండ్రిగ మండలంలో జర్నలిస్ట్ లు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నెల 18 వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ వీడియోలు చిత్రీకరిస్తున్న నేపథ్యంలో అతని పై వైసీపీ అల్లరి మూకలు విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే వైసీపీ గుండాలను అరెస్టు చేయాలని ,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ ,బి యన్ కండ్రిగ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొర్రా వేణు,బి యన్ కండ్రిగ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి, డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో,రాజకీయ పార్టీలు తెలుగుదేశం, సీపీఐ నాయకులు పాల్గొని,రాష్ట్రంలో జర్నలిస్ట్ లపై దాడులను ముఖ్యమంత్రి చూసి చూడనట్లుగా వ్యవహరించడం బాధాకరమని,మానవత్వం తో స్పందించని ప్రభుత్వం సామాన్యులకు న్యాయం చేస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రిపోర్టర్ పై జరిగిన దాడిలో పోలీసులు పాత్ర కూడా ఉండి ఉంటుందని, సిద్ధం సభలో రాష్ట్ర పోలీసు శాఖ మొత్తం అక్కడ ఉన్నా కూడా భౌతిక దాడిని అరికట్టలేకపోయింది అంటే రాష్ట్రం లో భద్రత కు కరువైంది అని స్పష్టం గా తెలుస్తుంది అని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి చరమ గీతం తప్పకుండా పాడుతారని,వాపోయారు. ఈ కార్యక్రమంలో బి యన్ కండ్రిగ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు,సీపీఐ నాయకులు,జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజాపోరు-2కో కన్వీనర్‌గా గిద్దలూరి మనోజ్

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**



బిజెపి ప్రజా పోరు-2 కార్యక్రమం గూడూరు నియోజకవర్గ కోకన్వీనర్ గా గిద్దలూరి మనోజ్ కుమార్ ని ఎంపికచేసిన బీజేపీ రాష్ట్ర అధిష్టానం.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు,తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ఆదేశాల మేరకు, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21వ తేదీ నుండి జరగబోయే ప్రజా పోరు-2 కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గం కోకన్వీనర్ గా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ను ఎంపిక చేశారు.కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరియు రాష్ట్రంలో వైసిపి పాలన వలన ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా పోరు -2 కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గూడూరు నియోజకవర్గానికి కో కన్వీనర్ గా మనోజ్ కుమార్ ను ఎంపిక చేయడం పట్ల బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, ఏబీవీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## తహసీల్దార్ గారూ న్యాయం చేసి ఆదుకోండి.....!

- **ప్రాధేయ పడుతున్న చిట్టేడు ముస్లిం కుటుంబాలు**

**కోట, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**



గత ఎన్నో సంవత్సరాలు నుండి తమ ఆధీనంలో ఉన్న భూమిని ముస్లిం కుటుంబాలకు ఉపయోగపడేలా న్యాయం చేయాలని చిట్టేడు ముస్లిం మైనారిటీలు ఎస్ కే రఫీ,మస్తాన్ భాష,అమీర్ భాష లు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని స్థానిక తాహాసిల్దార్ కార్యాలయంలో చిట్టేడు గ్రామానికి చెందిన ముస్లిం కుటుంబాలు తాహాసిల్దార్ డి.నాగరాజరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ ముస్లిం కుటుంబాలకు కోట మండలంలోని టీడీపీ నాయకులు, కోట ఎంపీటీసీ షేక్.షంసుద్దీన్ మద్దతు పలికారు.అనంతరం చిట్టేడు ముస్లిం సోదరులు రఫీ, అమీర్ బాష,మస్తాన్ సాహెబ్ లు మాట్లాడుతూ చిట్టేడు గ్రామం అంకమ్మ మిట్ట నందు మా పూర్వీకుల కాలము నుండి సర్వే నంబర్ 341 లో 2-20 ఎకరాలు తమ ఆధీనంలో ఉండి స్మశాన వాటిక,రంజాన్,బక్రీద్ లు లాంటి మరెన్నో వాటికి ఉపయోగించుకుంటున్నామని అన్నారు.అయితే అదే గ్రామానికి చెందిన షెడ్యూల్ తెగ ఎరుకుల కులానికి చెందిన వారికి ముస్లిం స్మశాన వాటికను వారికి ఇవ్వాలనే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి తమ ఆధీనంలో ఉన్న భూమిని తమకే దక్కేలా న్యాయం చేయాలనీ తాహాసిల్దార్ ను కోరారు.అనంతరం తాహాసిల్దార్ స్పందించి స్థానిక ఆర్ ఐ,సర్వేయర్,వి ఆర్ ఓ లతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తామని ముస్లిం మైనారిటీలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్టేడు ముస్లిం మైనార్టీలు ఉన్నారు.

## కొత్తపట్నం రైతులకు నష్టపరిహారం అందించాలి

- **కలెక్టర్‌కి వివరిస్తున్న మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్**




**కోట, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

చెన్నై,బెంగళూరు కోస్టల్ కారిడార్ భూములు కి సంబంధించిన రైతులకు నష్టపరిహారం అందించాలని కొత్తపట్నం ఉప సర్పంచ్, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీకి చెందిన సర్పంచ్ ఈదూరు. తిరుపాలయ్య,ఉప సర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్ గూడూరు డివిజన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి విచ్చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ షా ని మర్యాదపూర్వకంగా కలిసి చెన్నై బెంగళూరు పోస్టల్ కారిడార్ భూములు కి చెందిన రైతులకు తక్షణమే 254 ఎకరాలుకు నష్టపరిహారం అందించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.అనంతరం ఉప్పల. ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ 2015-16 సంవత్సరంలో సీబిఐసీ ప్రాజెక్టు క్రింద ల్యాండ్ ఎక్వైర్ చేయడం జరిగిందని,దానిలో ప్రైవేటు పట్టాదారులకు కొంతమేర నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా అసైన్మెంట్,సిజెఎఫ్ఎస్,డీకే టి ల్యాండ్స్ కు నష్టపరిహారం ఇవ్వకనే 2021 సంవత్సరంలో కోట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నందు 254 ఎకరాలు ఎన్ ఐ సీ డి ఐ సీ కే కంపెనీ పేరు మీద డాక్యుమెంట్ లో ఏ పి ఐ ఐ సీ వారు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆన్లైన్లో మా పేర్లు లేకుండా వారి పేర్లు రికార్డుల్లో మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ ఇప్పటివరకు 254 ఎకరాల భూమికి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు.గతంలో ఆర్డీవో,కలెక్టర్,ఏ.పి.ఐ.ఐ.సి జీఎమ్ లను కలిసి పలుమార్లు తెలిపిన కూడా ఎలాంటి ఫలితం లేదని అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఉన్న కలెక్టర్ ని కూడా కలిసి తెలిపామని, ఆయన సంబంధిత అధికారులకు చెప్తే నాకు కూడా ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం జరగలేదన్నారు.ఇప్పటికైనా ప్రస్తుతం మీరు మా రైతుల సమస్యలను క్షుణ్ణంగా ఆలోచించి తక్షణమే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు.

## ఏపిలో జగన్ పేరు చెబితేనే మరెన్నో గుర్తుకు వస్తాయి....!

- **వైసీపీ మండల కమిటీ సెక్రటరీ కర్లపూడి.సురేంద్ర వెల్లడి**

**కోట, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**



ఏపీ లో జగన్ పేరు చెబితేనే మరెన్నో ఉపయోగపడే పథకాలు గుర్తుకొస్తాయని వైసీపీ మండల కమిటీ సెక్రటరీ కర్లపూడి సురేంద్ర అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం విద్యా కానుక గోరుముద్ద,బాగుపడ్డ పాఠశాలలు,బైజుస్ కంటెంట్,బైలింగువల్ ట్యాబ్లు,డిజిటల్ బోధనతో ఐయఫ్ పీ ప్యానళ్లు, తొలిసారిగా సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ టోఫెల్ శిక్షణ సీబీఎస్ఈ నుంచి ఐబి వరకు ప్రయాణం గుర్తుకొస్తాయి,పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ తో విద్యా దీవెన,వసతి దీవెన,జాబు ఓరియెంటెడ్ గా కరీక్యూ లంలో మార్పులు ఆన్లైన్ వర్టికల్స్ చదువులతో అనుసంధానం,ఇవన్నీ తల్లిదండ్రులకు వివరించాలి,ఇవన్నీ కొనసాగాలంటే పిల్లలు అనర్గళంగా ఇంగ్లీషులో మాట్లాడాలంటే పెత్తందార్ల పిల్లలతో పోటీపడే పరిస్థితి రావాలంటే మీ అన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే జరుగుతుందని చెప్పండి, ఇవాళ ఒకటో తరగతిలో ఉన్న పేదింటి పాప పేదింటి బాబు మరో 10-15 ఏళ్లలో అంతర్జాతీయ చదువులతో గొప్ప ఉద్యోగాలు సాధించాలంటే మీ అన్న ప్రభుత్వం మాత్రమే చేయగలుగుతుందన్నారు..ఇవాళ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరిని సేవలతో విస్తరించిన ఆరోగ్యశ్రీ 104. 108 వాహనాలు ఆరోగ్య ఆసరా విలేజ్ క్లినిక్ ఫ్యామిలీ డాక్టర్ ఆరోగ్య సురక్ష ఆదుకుంటున్నాయి,వీటి పేరు వింటే కోవిడ్ కష్టకాలంలో అందించిన సేవలు గుర్తుకొస్తాయి,పేదల వైద్యం కోసం అప్పులు పాలు కాకూడదన్నా గడపగడపకు వైద్యం అందించే పరిస్థితి కొనసాగాలన్నా లబ్ధిదారులే స్టార్ క్యాంపినర్లుగా ముందుకు రావాలని కోరాలని తెలిపారు.

## అట్టహాసంగా వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

వైకాపా నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి దాతృత్వంతో నిర్వహిస్తున్న వై ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో అత్తహాసం గా ప్రారంభం అయ్యాయి. మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు కొండల విద్యాసాగర్, ప్రభు అర్మగం,చెరుకూరు మురళీ ల నేతృత్వం లో ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్ ను గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు బూదురు గురవయ్య తొలి బ్యాటింగ్ చేయగా వైకాపా యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండూరు సునీల్ రెడ్డి బౌలింగ్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు కొండల విద్యాసాగర్, ప్రభు అర్మగం,చెరుకూరు మురళీ, కొట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడులో జరిగిన వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు




**సత్యవేడు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జగనన్న సంకల్పించిన సంక్షేమ పథకాల అమలు లో కీలక పాత్ర పోషిస్తున్న సారధులు-వారదులు అయిన వాలంటీర్ల పాత్ర చాలా కీలకం.. అందుకే ఇతర రాష్ట్రాల వారు కూడా ఈ వాలంటీర్ వ్యవస్థ మీద అధ్యయనం చేశారంటే ప్రభుత్వ పాలనలో వారి పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పార్టీలకు, రాజకీయాలకు, ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అతీతంగా చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి అంటే వాటికి వారదుల్లా ఉన్న వాలంటీర్ వ్యవస్థ వల్లనే.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రభుత్వపరంగా అందవలసిన పథకాలు ప్రజలకు అవసరమైన ఇతర అవసరాలను తీరుస్తూ.... ఏ రాజకీయ నాయకుల వద్దకు పోవాల్సిన అవసరం లేకుండా..... వాలంటీర్ల ద్వారా ప్రజల పనులు- అవసరాలు తీరుతుండడం లబ్ధిదారులు లబ్ధి పొందుతుండడం .... ఆ వాలంటీర్ల నిస్వార్థ సేవను గమనించి వారికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు అందరూ వారిని సన్మానించి సత్కరించడం... గర్వంగా ఉందని వాలంటీర్ వ్యవస్థ కొనసాగాలన్న, వారిద్వారా ప్రజా సమస్యలు తీరాలన్న, సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, దారిద్ర రేఖకు దిగువనున్న ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న , వారి పిల్లలు విద్యావంతులు అవ్వాలన్నా, ఇచ్చిన వాగ్దానాలను సంక్షేమ పథకాల రూపంలో అమలు చేస్తున్న- ఇచ్చిన మాటమీద నిలబడి.... మాటను నిలబెట్టుకొని ప్రజల సంక్షేమ అభివృద్ధి పాలన చేస్తున్న జగనన్న మళ్ళీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# మేడారంలో సందడేసందడి












## మేడారంలో అత్యవసర ఆస్పత్రి

- టీటీడీ కళ్యాణ మండపంలో 50 బెడ్స్ దవాఖాన
- 30 చోట్ల ఉచిత హెల్త్‌క్యాంప్‌లు

**ములుగు, ఫిబ్రవరి20 (శ్రీచక్ర) :**

మేడారం జాతరకు భక్తులు క్యూ కట్టారు ఇప్పటికే 50 లక్షలకు పైగా మంది భక్తులు మేడారం దర్శించుకున్నారు. బుధవారం నుంచి మేడారం మహాజాతర మొదలు కాబోతుండటంతో భక్తులు పోటెత్తనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వైద్యఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో 50 బెడ్స్ దవాఖాన ఏర్పాటు చేశారు. 30 చోట్ల ఉచిత హెల్త్‌క్యాంప్‌లు నిర్వహిస్తున్నారు. భక్తులకు 24 గంటల పాటు వైద్య సౌకర్యం అందించనున్నారు. అన్ని చోట్లా కలిపి 150 మంది స్పెషలిస్టు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు. జాతర పరిసర ప్రాంతాల్లో 4 బెడ్స్‌తో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఒక్కో చోట ముగ్గురు డాక్టర్లు అందుబాటులో ఉంటారు. డాక్టర్లు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది కలిపి రెండు వేల మందికి పైగా జాతరలో డ్యూటీలు నిర్వహిస్తారని డీఎంఅండ్‌హెచ్‌వో అప్పయ్య ప్రకటించారు. అత్యవసరంగా రోగులను తరలించేందుకు 108 అంబులెన్సులు 15 అందుబాటులో ఉంచారు. అలాగే టెంపరరీ బ్లడ్ బ్యాంక్ కూడా ఏర్పాటు చేశారు. మహజాతర సందర్భంగా సరిపోయే బెడ్స్,మెడిసిన్, ఇంజెక్షన్ లను అందుబాటులో ఉంచారు అధికారులు. జాతర సమయంలో ప్రతి రోజు 300 మందికి పైగా ఔట్ పేషంట్లకు ట్రీట్మెంట్ అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫిడ్స్ , స్పృహ తప్పి పోవడం , ఆల్కహాల్ ఇంటాక్సిక్, తల గాయాలతో హెల్త్ క్యాంపస్ కు వస్తున్నారు బాధితులు.ఎమ్జంగ్÷న్సీ కేసులను ములుగు టౌన్ కు తరలిస్తున్నారు వైద్యులు. ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుండటంతో భక్తులు తమ జాగ్రత్తలో ఉండాలని సూచిస్తున్నారు వైద్యులు. మేడారం జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. మౌలిక వసతులు, నిర్వహణ కోసం రూ.105 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే.

## మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

- 6వేల బస్సులు నడుపుతున్నట్లు సజ్జన్నార్ వెల్లడి




**హైదరాబాద్,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

మేడారం మహా జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఇప్పటికే బస్సులు అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. రద్దీ అధికంగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులు ఏర్పాటు చేసి అక్కడి నుంచి బస్సులు నడుపుతున్నట్లు వివరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్ద మొత్తంలో మేడారం జాతరకు బస్సులను తిప్పుతున్నందున రెగ్యులర్ సర్వీసులను తగ్గించాం. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశముంది. ఈ సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలి. మేడారం జాతర పూర్తయ్యే వరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరుతున్నా. తెలంగాణకే తలమానికమైన ఈ పండుగను విజయవంతం చేసేందుకు ప్రజలంతా సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

- భారీగా తరలివస్తున్న భక్తులు
- నేటినుంచి నాలుగురోజుల జాతర
- పూనుగొండ్ల పగిడిద్దరాజు గుడిలో ప్రత్యేక పూజలు
- గద్దెల వద్దకు బయలుదేరిన పగిడిద్దరాజు
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

**మహబూబాబాద్,ములుగు,ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. వనదేవరుడు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును, ఆయన తనయుడు జంపన్నను మంగళవారం మేడారం తీసుకెళ్లేందుకు పూజారులు ఏర్పాట్లు చేశారు. గిరిజన సంప్రదాయాలు, శివసత్తుల పూనకాల మధ్య మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలోని దేవాలయం నుంచి పగిడిద్దరాజును, ములుగు జిల్లా కన్నెపల్లి నుంచి జంపన్నను మేడారం తీసుకెళ్లనున్నారు. బుధవారం నాడు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దె పైకి తీసుకురానున్న నేపథ్యంలో... అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు తులాభరంతో బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా వడిబియ్యం, చీర, సారెతో పూజలు చేశారు.భక్తులు పూనకాలతో పరవశిస్తు అమ్మవార్ల దీవెనల కోసం గద్దెల వద్దకు చేరుకుంటున్నారు మేడారం జనసందోహంతో ఆధ్యాత్మిక భక్తి భావనతో పులకించి పోతోంది. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగొండ్లలో పగిడిద్దరాజు గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. పగిడిద్దరాజును తీసుకుని కోయ పూజారులు అటవీ మార్గంలో కాలినడకన మేడారంకు బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి పగిడిద్దరాజు మేడారంకు రానున్నారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క - సారలమ్మ మేడారం జాతర ఈనెల 21 నుంచి నాలుగు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి జరుగుతుంది. జాతరకు ఒకరోజు ముందే పగిడిద్దరాజును మేడారంకు తీసుకువస్తారు. అనంతరం సారలమ్మ, గోవిందరాజును గ్దదెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 22న సమ్మక్క దేవతను గద్దెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 23న భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఫిబ్రవరి 24న దేవతల వనప్రవేశం ఉండగా... ఫిబ్రవరి 28వ జాతర పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయి.మంగళవారం ఉదయం పూనుగొండ్ల సమీపంలోని దేవుడి గుట్ట నుంచి పగిడిద్దరాజును తీసుకొచ్చి దేవాలయంలో ప్రతిష్ఠిస్తారు. శాంతి పూజా కార్యక్రమాల అనంతరం పెన్క వంశీయులు పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా సిద్ధం చేసారు. ఆ పడగ రూపాన్ని గ్రామంలో ఊరేగించిన అనంతరం పూనుగొండ్ల అడవుల నుంచి మేడారానికి కాలినడకన తీసుకెళ్లే కార్యక్రమం మొదలు పెట్టారు. పూజారి జగ్గారావుతోపాటు మరో పదిమంది పూజారులు, పలువురు భక్తులు పగడిద్దరాజు వెంట బయలు దేరుతారు. మధ్యలో గోవిందరావుపేట మండలం కర్లపల్లి లక్ష్మీపురం లోని పెన్క వంశీయుల వద్ద మంగళవారం రాత్రి విడిది కల్పిస్తారు. బుధవారం ఉదయాన్నే బయలుదేరి రాత్రి సారలమ్మ చేరుకునే సమయానికి పగిడిద్దరాజును మేడారం గద్దెకు చేరుస్తామని ప్రధాన పూజారులు చెప్పారు. సమ్మక్క తనయుడు, సారలమ్మ సోదరుడైన జంపన్నను కన్నెపల్లి నుంచి పోలెబోయిన వంశస్థులు మేడారం తీసుకు రానున్నారు. పూజారి పోలెబోయిన సత్యం ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మంగళవారం సాయంత్రం 5 గంటలకు కన్నెపల్లి నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు మేడారానికి చేరుకుంటారు. ఆ వెంటనే లక్షల మంది భక్తుల మధ్య జంపన్నను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. మహాజాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలనుంచి లక్షలాదిగా వచ్చే భక్తులతో మేడారం కుంభమేలాను తలపిస్తుంది. నాలుగు రోజులపాటు గిరిజన సంప్రదాయాల ప్రకారం దీనిని నిర్వహిస్తారు. ఈనెల 21న కన్నెపల్లి నుంచి సారలమ్మను, ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజులను పూజారులు తీసుకొచ్చి గ్దదెలపై ప్రతిష్ఠిస్తారు. దీంతో తొలిరోజు ఘట్టం పూర్తవుతుంది. 22న కీలక ఘట్టమైన సమ్మక్కను చిలుకలగుట్ట మీద నుంచి తీసుకొచ్చి గ్దదెపై ప్రతిష్ఠిస్తారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క ఆగమనాన్ని చూసి భక్తులు పులకించిపోతారు. పోలీసులు, జిల్లా అధికారుల సమక్షంలో గాల్లోకి కాల్పులు జరిపి ఘన స్వాగతం పలుకుతారు. 23న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గ్దదెలపై కొలువై భక్తులకు దర్శనమిస్తారు. 24న దేవతల వనప్రవేశం ఉంటుంది.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
రాజమండ్రి/తిరుపతి/వెస్ట్ గోదావరి

# రాబోయే రోజుల్లో ఫ్యాన్ రెక్కలు ఇరగటం ఖాయం మాజీ యమ్ఎల్ ఏ సునీల్ కుమార్

**గూడూరు, ఫిబ్రవరి19(శ్రీచక్ర) :**

అభివృద్ధి చేసాం అని మాయ మాటలు చెప్పే ప్రభుత్వానికి రాబోయే ఎలెక్షన్ లలో ఫ్యాన్ రెక్కలు విరగొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు - పాశం సునీల్ కుమార్, మాజీ శాసన సభ్యులు నియోజకవర్గం ఇంచార్జ్ తన స్వగృహం నందు మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టి ఈ ముఖ్యమంత్రి ద్రోహం చేశారు.సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హత మీకు లేదు రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాలన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు.సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారు అని ప్రశ్నించారు వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు ఈ ముఖ్యమంత్రి కి 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను మీరు రద్దు చేశారు ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయి మీ పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా, అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయి. కావున రాబోయే రోజులలో మీ ఫ్యాన్ రెక్కలు విరగొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.



## నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేద్దాం :డాక్టర్ చప్పిడి



**కాజులూరు, ఫిబ్రవరి19(శ్రీచక్ర) :**

నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేద్దామని విద్యార్థులకు శారీరా దారిద్యం, మానసిక ఉల్లాసం కలిగించేవి క్రీడలేనని మోడరన్ వెంటాథలం రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం సీనియర్ నాయకులు డాక్టర్ చప్పుడు వెంకటేశ్వరరావు అన్నారు. ముంబై హోస్టింగ్ ఇంటర్నేషనల్ హొటల్లో మోడరన్ పెంటాతలాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సంధ్య పాలేకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ చప్పిడి తెలియ చేశారు. వచ్చే నేషనల్ గేమ్స్ లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి జాతీయ , అంతర్జాతీయ క్యాలెండర్లకు సంబంధించి పలు అంశాలను చర్చించి తీర్మానం చేసారు.. నేషనల్ గేమ్స్ జరిపించుటకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం ముందుకు వచ్చిన సందర్భంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని జబల్పూర్ లో లేజర్ రన్ ఛాంపియన్షిప్ బెంగళూరులో లేజర్ రన్ సిటీ టూర్, జాతీయ అంతర్జాతీయ కోచ్ లకుశిక్షణ కార్యక్రమం టైం టేబుల్ కూడా నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి విఠల్ సింగర్ కర్ కోశాధికారి ఆర్ కృష్ణయ్య వివిధ రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన గూడూరు మున్సిపల్ కమిషనర్



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర):**

గూడూరు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈరోజు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలతో ఈరోజు గూడూరు పట్టణంలోని, పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేవా, టాయిలెట్లలో లైట్లు, పోలింగ్ కేంద్రాలలోకి వెలుతురు బాగా వచ్చేలా కిటికీలు ఉన్నాయా లేవా అని పరిశీలించినట్లు గూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా, అన్ని వస తులను ఏర్పాటు చేస్తున్నామని, ఈరోజు పట్టణంలోని 46 పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని గూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.గూడూరు పట్టణం లోని ఎంపీడీవో కార్యాలయంలో, ఎంఈఓ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను సచివాలయం సెక్రటరీలతో, మున్సిపల్ అధికారులతోసందర్శించడం జరిగింది.అలాగే వికలాంగులకు, వృద్ధులకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయవలసిందిగా, జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వాటిని గుర్తించి, ఆ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూస్తామనిగూడూరు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.మున్సిపల్ కమిషనర్ తో పాటు,గూడూరు మండల విద్యాశాఖ అధికారి 2,కోడూరు మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, గూడూరు మండల కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

## నారసింహుడు పెండ్లి కొడుకాయెనె

● సుందరగిరిపై అట్టహాసంగా ప్రారంభమైన కళ్యాణోత్సవాలు



**ద్వారకాతిరమల, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

ద్వారకాతిరుమల: మండలంలోని ఐఎస్.జగన్నాథపురం సుందరగిరిపై కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారు భీష్మ ఏకాదశి పర్వదినాన పెండ్లి కుమారుడయ్యారు. స్మార్త ఆగమయుక్తంగా పాంచాహ్నిక దీక్షతో వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ కనకవల్లీ, లక్ష్మి అమ్మవార్లు పెండ్లి కుమార్తెలయ్యారు. ముందుగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉంచి, విశేష పుష్పాలంకారాలు చేశారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ పండితులు నారసింహుడిని పెండ్లి కుమారునిగాను, అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగాను చేశారు. ఆలయ ఏఈవో ఆర్.లక్ష్మణస్వామి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యహావాచన, రుత్విగ్వరణ. అంకురార్పణ, కలశస్థాపన, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్టాపన వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. వేలాది మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.


## దెందులూరులో ప్రపంచ న్యాయ దినోత్సవం



**దెందులూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న మాళవిక మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రతి ఏటా ఫిబ్రవరి 20 జరుపుకుంటారని అదేవిధంగా సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించేదే సామాజిక న్యాయ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రధానంగా పేదరికం ,నిరుద్యోగం, లింగ సమానత్వం మానవ హక్కులు సామాజిక రక్షణ వంటి సమస్యలను పరిష్కరించటం దీని యొక్క ప్రధాన లక్ష్యమని 2009 నుండి ఈ దినోత్సవాన్ని జరుపు కోవాలని, ఐరాస ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ నిర్వాహకులు నూకరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాలాయగూడెం శ్రీఅచ్చమ్మ తల్లి దర్శించుకున్న చింతమనేని, బడేటి



**దెందులూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

మండలంలోని గాలాయిగూడెం శ్రీఅచ్చమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి ఉత్సవాలు నాలుగు రోజు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీఅచ్చమ్మ తల్లి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు తేదేపా ఇంచార్జ్ బడేటి చంటి, జనసేన పార్టీ నాయకుడు రెడ్డి అప్పల నాయుడు అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నారా శేషు, తెలుగుదేశం నాయకులు పూజారి నిరంజన్ ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాట్నాలమ్మను దర్శించుకున్న తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**దెందులూరు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**



పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ తల్లిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ కొఠారు రామచంద్రరావు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాట్నాలమ్మ వారు ఎంతో మహిమగల దేవత అని దర్శించుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాట్నాలమ్మ గుడి ఛైర్మన్ చల్లగోళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

● ప్రత్తిపాడు జర్నలిస్టుల నిరసన



**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 20 (శ్రీచక్ర) :**

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడిని ఖండిస్తూ ప్రత్తిపాడులో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ల జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు.జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేసి అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాప్తాడు ఘటనపై డీజీపీ నిందితులను తక్షణమే అరెస్టు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతీఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

● బందనపూడి సర్పంచ్ తిరుమల వేణి



**కాజులూరు, ఫిబ్రవరి20(శ్రీచక్ర) :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్షాశిబిరాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమములో బాగంగా బంధనపూడి సచివాలయంలో ఆరోగ్య శిబిరము నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరానికి తరలివచ్చిన రోగులకు పలు రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్తం, నీరుడు, జ్వరం తదితర పరీక్షలు, ఈసిజి, రక్తపోటు ఇతర పరీక్షలు నిర్వహించి, రోగులకు వైద్య పరీక్షలు చేసారు అనంతరం మందులు ఉచితముగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో మ గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబందించిన వైద్యులు,డా.సౌజన్య, డా.శ్రేయ,డా .విశ్వనాథ్, అలాగే కంటివైద్య నిపుణులు పలువురు స్పెషలిస్ట్ లు దీర్ఘకాలిక వ్యాధులుకు సంబంధించిన రోగులకు చికిత్స అందజేసారు. ఈ వైద్య శిబిరములో మొత్తం 392 మంది రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 9 మందిని మెరుగైన వైద్య సేవల నిమిత్తం రిఫర్ చేసారు. కగా ఈ వైద్య శిబిరం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతీఒక్కరికీ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## కొత్త పూజాను చూస్తారంటున్న హెగ్డే

గత ఏడాది ఏప్రిల్‌లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆరోజు షాహిద్‌కపూర్‌తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని మంగళూరు భామ పూజా హెగ్డే అంటున్నారు. తన కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ప్ర్రొ÷ల్ కేస్ ఇన్విస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్‌కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్‌ని షాక్‌కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.

# నేడు గోవాలో నటి రకుల్ పెళ్లి

**హాజరు కానున్న పలువురు ప్రముఖులు**



గత రెండేళ్లలో బాలీవుడ్‌లో ఎన్నో సెలబ్రిటీల పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఆ జాబితాలో చేరనుంది. హీరో, ప్రొడ్యూసర్ అయిన జాకీ భగ్నానీని రకుల్ ప్రేమించి పెళ్లి చేసుకోనుంది. ఫిబ్రవరి 21న గోవాలో రకుల్, జాకీ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక దానికోసం రెండు రోజుల ముందే అక్కడికి చేరుకున్నారు. రకుల్, జాకీ.. ఇద్దరికీ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. అందుకే హిందీ సినీ పరిశ్రమలో వీరిద్దరికీ క్లోజ్ అయిన నటీనటులు ఈ వివాహానికి హాజరు కానున్నారు. అంతే కాకుండా ఒక సీనియర్ నటి ఈ పెళ్లిలో డ్యాన్స్ చేయడంతో పాటు తనకు కాబోయే భార్య రకుల్‌కు ఒక స్పెషల్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేశాడట జాకీ. రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ మూడేళ్ల క్రితం తమ ప్రేమ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. అప్పటినుండి వీరి పెళ్లి ఎప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. చివరగా గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది అని రూమర్ మొదలయ్యింది. అది రూమర్ కాదు.. నిజమే అని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ పెళ్లిలో తనకు కాబోయే భార్య రకుల్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్‌ను ఎ÷-లాన్ చేశాడట జాకీ భగ్నానీ. అక్కడ తన కోసం పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నాడని సమాచారం. వారి లవ్ స్టోరీపై ఒక ప్రత్యేకంగా పాటను రాయించాడట జాకీ. మయూర్ పూరీ అనే రైటర్‌తో రకుల్, తన ప్రేమకథను 'బిన్ తేరే' అనే పాటను తయారు చేయించాడట. ఈ పాటపై పెళ్లిలో జాకీ స్పెషల్ పెర్ఫార్మెన్స్ ఉంటుందని సమాచారం. బిన్ తేరే' పాటకు తనిష్క్ బాగ్చీ సంగీతాన్ని అందించగా.. జాహ్రాహ్ ఎస్ ఖాన్, రోమిలతో పాటు జాకీ స్వయంగా దీనిని పాడాడు. 'రకుల్ కోసం రాయించిన ఈ పాట కోసం జాకీ తన ప్రాణం పెట్టాడు. ఇది పెళ్లిలో ముఖ్యమైన ఘట్టం కానుంది. తనకు గుర్తుండిపోయే గిఫ్ట్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ఐడియాతో ముందుకొచ్చాడు. ఈ పాట వారి ప్రేమకథను సెలబ్రేట్ చేసే విధంగా ఉంటుంది' అని జాకీ సన్నిహితులు రివీల్ చేశారు. దీంతో పాటు పెళ్లికి వచ్చిన గెస్టులకు కూడా స్పెషల్ పర్ఫార్మెన్స్‌లు ఉండనున్నాయి. సీనియర్ నటి శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి రకుల్, జాకీల పెళ్లిలో పెర్ఫార్మ్ చేయనున్నట్టు సమాచారం. లక్ష్మి మంచు, ప్రగ్యా జైస్వాల్, అజయ్ దేవగన్.. ఇలా ఎందరో సెలబ్రిటీలు రకుల్, జాకీల పెళ్లిలో సందడి చేయనున్నారు. పెళ్లి పనుల కోసం గోవాకు బయల్దేరే ముందు ముంబాయ్‌లోని సిద్ధి వినాయకుడి ఆలయాన్ని సందర్శించుకుంది ఈ జంట. దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. 2021లో ముందుగా వీరి ప్రేమ గురించి బయటపెట్టారు రకుల్, జాకీ. అప్పటినుండి ఇప్పటివరకు వీరు పెద్దగా బయట కలిసి కనిపించకపోయినా.. సందర్భం వచ్చినప్పుడల్లా సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమను బయటపెడుతూనే ఉన్నారు. గోవాలో జరగనున్న డెస్టినేషన్ వెడ్డింగ్‌లో కొందరు సినీ సెలబ్రిటీలతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు.




# ఫర్హాన్ అక్తర్ డాన్ 3 లో కియారా

రామ్ చరణ్ తో 'గేమ్ చెంజర్' సినిమా చేస్తున్న బాలీవుడ్ నటి కియారా అద్వానీ ఇప్పుడు మరో పెద్ద ఛాన్స్ కొట్టేసింది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ తీయబోయే 'డాన్ 3' సినిమాలో కియారా అద్వానీ చేస్తున్నట్టుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఇందులో రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తుండగా, అతనికి జోడీగా కియారా అద్వానీ చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. ఇది ఇంతకు ముందు తీసిన 'డాన్' సినిమాకి రెండో సీక్వెల్ గా రావటం విశేషం. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ సామాజిక మాధ్యమం ద్వారా ఈ విషయాన్ని చెపుతూ, మా డాన్ యూనివర్స్‌కి స్వాగతం అంటూ కియారా అద్వానీ కి చెప్పారు. కియారా మొదటిసారిగా రణవీర్‌సింగ్‌తో ఈ సినిమాలో నటిస్తున్నారు, ఇంతకు ముందు ఆమె రణవీర్ సింగ్ తో చెయ్యలేదు. ఇంతకు ముందు వచ్చిన రెండు సినిమాలలో షా రుఖ్ ఖాన్, ప్రియాంక చోప్రా నటించారు, ఇప్పుడు రణవీర్ సింగ్ ఈ మూడో సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నారు.ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుందని అంటున్నారు, ఇందులో కియారా అద్వానీ ఒక యాక్షన్ పాత్రలో కనిపించ నున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కియారా ఇంకో యాక్షన్ సినిమాలో కూడా నటిస్తున్నారు. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిపి నటిస్తున్న 'వార్ 2'లో కూడా కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. ఇంతవరకు యాక్షన్ పాత్రలు చెయ్యని కియారా ఇప్పుడు ఈ 'డాన్ 3', 'వార్ 2' లతో, యాక్షన్ జానర్‌లో కూడా తన ప్రతిభ చూపించుకోవడానికే అవకాశం దక్కింది. అలాగే తెలుగులో 'గేమ్ చెంజర్' లో రామ్ చరణ్ పక్కన నటిస్తోంది. దీనికి శంకర్ దర్శకుడు. ఈ సినిమా తెలుగుతో పాటు అన్ని భాషల్లో విడుదలవుతోంది.

# పాత జ్ఞాపకాలు అమోఘం

**బికినీ ఫోటోలను విడుదల చేసిన ఇలియానా**

గోవా బ్యూటీ ఇలియానాకు బీచ్ అన్నా, బాత్ టబ్ అన్నా ప్రాణం. కుదిరితే బీచ్ దగ్గర విహరిస్తుంటుంది. లేదా ఇంట్లో ఉన్న బాత్ టబ్‌నే బీచ్ గా భావిస్తూ నీటితో ఆడుతుంటుంది. కెరీర్ బిగినింగ్ నుంచి జీరో సైజ్ బాడీని మెయినటెన్ చేస్తున్న కథానాయిక ఈమె. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీని ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది. తాజాగా ఇలియానా పోస్ట్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె గర్భవతిగా ఉన్న సమయంలో బికినీ ధరించి బాత్రూమ్‌లో దిగిన ఫొటో ఒకటి ఇన్స్టాలో షేర్ చేసింది. ఈ మిర్రర్ సెల్ఫీ బ్లాక్ అండ్ వైట్‌లో ఉండటం విశేషం. బ్లాక్ బికినీలో ఓ చేత్తో తన బేబీ బంప్‌ను చూపిస్తూ సెల్ఫీ దిగింది. 'ఏడాది కిందట. నాలుగు నెలల ప్రెగ్నెంట్‌గా ఉన్న సమయంలో ఇలా' అనే క్యాప్షన్‌తో ఇలియానా ఈ ఫొటో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం తన పార్ట్‌నర్‌తో అమెరికాలో ఉన్న ఆమె గర్భవతిగా ఉన్నప్పటి ఫొటోలు చూసుకుంటూ ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటోంది. ఆమె ఈ మధ్య తన పార్ట్‌నర్ మైఖేల్ డోలాన్‌తో కలిసి వాలెంటైన్స్ డే సెలబ్రేట్ చేసుకుంది. ప్రస్తుతం ఇలియానా హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**